ఇది కద నిజం
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
Www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply

Registered No : APTEL/25/A0818

# ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక

ఇది కద నిజం
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
Www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply

సోమవారం 27-04-2026 | పేజీలు : 4 | వెల : 2/- | సంపుటి :1 | సంచిక : 315 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్

# ట్రంప్‌పై కాల్పులు

## స్పందించిన ప్రధాని మోదీ


2 లో

**న్యూస్ డెస్క్, 26 ఏప్రిల్ (ఇది కద నిజం):** అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌పై హోటల్‌లో జరిగిన కాల్పుల ఘటనపై దేశ ప్రధాని మోదీ స్పందించారు. ప్రజాస్వామ్యంలో హింసకు తావులేదన్నారు. హింసను ప్రతి ఒక్కరు నిస్సందేహంగా ఖండించాలన్నారు. ఈ ఘటనలో ట్రంప్, మెలానియా, జేడీ వాన్స్ క్షేమంగా ఉండటంతో ఊరట చెందామన్నారు. కాగా, ట్రంప్‌పై హత్యాయత్నం కలకలం రేపింది. వాషింగ్టన్ హిల్టన్ హోటల్‌లో నిర్వహించిన వైట్ హౌస్ కరస్పాండెంట్స్ డిన్నర్‌లో దుండగుడు కాల్పులు జరిపాడు. సుమారు 5 నుంచి 8రౌండ్లు కాల్పులు జరిపినట్లు తెలిసింది. వెంటనే స్పందించిన సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు ట్రంప్, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్, విదేశాంగ మంత్రి మార్కో రూబియో సహా పలువురు కీలక నేతలను అక్కడి నుంచి సురక్షిత ప్రాంతానికి తరలించారు.

కాగా, ఈ ఘటన జరిగిన కొద్దిసేపటికే ట్రంప్ తన సోషల్ మీడియా ఖాతా 'ట్రూత్'లో పోస్ట్ చేస్తూ దీనిని 'ఒక అద్భుతమైన సాయంత్రం' అని అభివర్ణించారు. సీక్రెట్ సర్వీస్, లా ఎన్‌ఫోర్స్‌మెంట్ వేగంగా, ధైర్యంగా అద్భుతంగా పనిచేశాయని ప్రశంచారు. షూటర్‌ను అదుపులోకి తీసుకున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం కొనసాగాలని తాను కోరుకుంటున్నానని, అయితే తాను పూర్తిగా లా ఎన్‌ఫోర్స్‌మెంట్ మార్గదర్శకాలను పాటిస్తానన్నారు.

# రాత్రికిరాత్రే మారిన పరిణామాలు

## ప్లాన్ ఏ నుంచి ప్లాన్ బీకి కవిత



2 లో

**న్యూస్ డెస్క్, 26 ఏప్రిల్ (ఇది కద నిజం):** రాష్ట్ర రాజకీయాల్లో కొత్త చర్చకు దారి తీసిన అంశం కవిత పార్టీ వ్యవహారం. అయితే.. ఆమె పార్టీ పేరు వ్యవహారంలో ట్విస్టులు చోటుచేసుకుంటున్నట్లు జాగృతి వర్గాల ద్వారా తెలిసింది. ముందు నుంచి పలు రకాల పేర్లు వినిపిస్తున్నప్పటికీ.. 'తెలంగాణ ప్రజా జాగృతి' పేరునే పార్టీకి ఫైనల్ అని నిర్ణయం తీసుకున్నారు. అయితే.. చివరి నిమిషంలో పార్టీ పేరును టీఆర్ఎస్‌గా మారుస్తూ డిసైడ్ చేసినట్లు తెలిసింది. మొదట తెలంగాణ ప్రజా జాగృతి పేరుతో రాజకీయ పార్టీగా అడుగుపెట్టాలని ప్లాన్ 'ఏ'తో ముందుకెళ్లిన కవిత.. చివరి నిమిషంలో అనూహ్యంగా ప్లాన్ 'బీ'కి మారినట్లు సమాచారం.

**పర్మిషన్ ఇవ్వని ఎన్నికల సంఘం..**

పార్టీ వర్గాల సమాచారం ప్రకారం.. తెలంగాణ ప్రజా జాగృతి పేరుతో పార్టీని ఏర్పాటు చేయాలని కవిత ముందుగా భావించారు. దానికి సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ)కి సైతం అదే పేరుతో దరఖాస్తు చేసుకున్నారు.

# మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్

## 100 శాతం సబ్సిడీతో మరో కొత్త స్కీమ్


2 లో

**న్యూస్ డెస్క్, 26 ఏప్రిల్ (ఇది కద నిజం):** తెలంగాణ రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల (బీసీ) మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. నైపుణ్యం కలిగిన బీసీ మహిళలకు స్వయం ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ప్రతి నియోజకవర్గంలో వెయ్యి మంది మహిళలకు 100 శాతం సబ్సిడీతో అత్యాధునిక ఆటోమేటిక్ కుట్టు మిషన్ల పంపిణీ చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పథకం అమలుపై బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తాజాగా ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

# తెలంగాణలో పొలిటికల్ హీట్



- కేసీఆర్ రీ-ఎంట్రీతో బీఆర్ఎస్‌లో జోష్
- 119 నియోజకవర్గాల్లో బస్సు యాత్ర ప్లాన్
- హరీశ్ రావు వ్యాఖ్యలతో రాజకీయాల్లో హీట్
- కేటీఆర్ పాదయాత్ర.. కేసీఆర్ బస్సు యాత్ర
- కవిత కొత్త పార్టీతో గులాబీ శిబిరంలో టెన్షన్
- కాంగ్రెస్ vs బీఆర్ఎస్ మాటల యుద్ధం
- మోడీ టూర్‌తో తెలంగాణలో పొలిటికల్ ఫైర్
- రేవంత్ రెడ్డి పై హరీశ్ రావు ఆరోపణలు
- పీసీ ఘోష్ కమిషన్‌పై బీఆర్ఎస్ అసంతృప్తి
- ఎన్నికల ముందే కేసీఆర్ భారీ వ్యూహం

**న్యూస్ డెస్క్, 26 ఏప్రిల్ (ఇది కద నిజం):** తెలంగాణ రాజకీయం మరోసారి సెగలు కక్కుతోంది. ప్రధాన పార్టీల మధ్య మాటల యుద్ధం మొదలైంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ బహిరంగ సభల ద్వారా సై అంటే సై అంటూ సవాళ్లు విసురుకోగా త్వరలోనే తెలంగాణ గడ్డపై ప్రధాని మోడీ టూర్ రాజకీయంగా నిప్పులు రాజేస్తోంది. ఓ వైపు కాంగ్రెస్, మరో వైపు బీజేపీ విమర్శల దాడికి సతమతం అవుతున్న బీఆర్ఎస్ కు గోరుచుట్టు మీద రోకటిపోటు అన్న చందంగా ఇప్పుడు కవిత పార్టీ కొత్త టెన్షన్ గా మారింది. కారు స్పీడ్‌కు తెలంగాణ రాష్ట్ర సేన పార్టీ ఏ మేరకు బ్రేకులు వేయగలుగుతుంది అనే విషయం పక్కన పెడితే బీఆర్ఎస్ ఇంటి గుట్టును కవిత ఏ మేరకు డ్యామేజ్ చేయబోతున్నారు అనేది గులాబీ శిబిరంలో ఆందోళన కలిగిస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో గులాబీ బాస్ కేసీఆర్ కీలక వ్యూహరచం చేస్తున్నట్లు తెలుస్తోంది.

**త్వరలో బస్సు యాత్రలు:**

రాష్ట్రంలో అధికారం కోల్పోయాక ప్రజాక్షేత్రానికి దూరంగా ఉంటున్న కేసీఆర్ దాదాపు ఏడాది విరామం తర్వాత మొన్నటి జగిత్యాల సభతో ప్రజల ముందుకు వచ్చారు. ఈ సభ ద్వారా ఆయన తిరిగి కమ్ బ్యాక్ ఇచ్చారనే జోష్ బీఆర్ఎస్ శ్రేణుల్లో కనిపిస్తోంది. ఇదే ఉత్సాహాన్ని కంటిన్యూ చేస్తూ, ప్రత్యర్థులకు చెక్ పెట్టేలా ఆయన మరో భారీ వ్యూహంతో ఉన్నట్లు తెలుస్తోంది. త్వరలోనే 119 నియోజకవర్గాల్లో కేసీఆర్ బస్సు యాత్ర నిర్వహించబోతున్నట్లు మాజీ మంత్రి హరీశ్ రావు చేసిన వ్యాఖ్యలు స్టేట్ పాలిటిక్స్ లో ఆసక్తిగా మారాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన హరీశ్ రావు.. మా పార్టీ అధినేత కేసీఆర్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో బస్సు యాత్ర చేపడతారని స్పష్టం చేశారు. ఇప్పటికే తాను పాదయాత్ర చేస్తానని కేటీఆర్ ప్రకటించగా ఇప్పుడు కేసీఆర్ బస్సు యాత్రకు ప్రణాళికలు వేస్తుండటం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

మిగతా 2 లో..

# మండల స్థాయికి ప్రజావాణి

## సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు


2 లో

**న్యూస్ డెస్క్, 26 ఏప్రిల్ (ఇది కద నిజం):** రాష్ట్రంలో ప్రజల అర్జీలు, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మరింత పకడ్బందీగా అమలు చేయడంతో ప్రజావాణి సేవలను క్షేత్రస్థాయికి విస్తరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. దూర ప్రాంతాల నుంచి ప్రజలు హైదరాబాద్‌కు, జిల్లా కేంద్రానికి వచ్చే బదులు ప్రజావాణి సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలన్నారు. ఈ మేరకు ఆదివారం ఉదయం ఎంసీహెచ్ఆర్‌డీలో జరిగిన సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంవో అధికారులను ఆదేశించారు.

# తెలంగాణలో ప్రారంభమైన తొలి విడత జనగణన

## ఆన్‌లైన్‌లో స్వీయ గణన చేసుకున్న గవర్నర్


2 లో

**న్యూస్ డెస్క్, 26 ఏప్రిల్ (ఇది కద నిజం):** తెలంగాణ రాష్ట్రంలో 2027 జనాభా లెక్కల (సెన్సస్) తొలి విడత ప్రక్రియ ఆదివారం లాంఛనంగా ప్రారంభమైంది. రాష్ట్ర ప్రథమ పౌరుడైన గవర్నర్ శివప్రతాప్ శుక్లా ఆన్‌లైన్ విధానంలో తన వివరాలను నమోదు చేసుకోవడం ద్వారా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

# అమరావతి రైతులకు తీపి కబురు

## మే 1 నుంచి అకౌంట్లలోకి డబ్బులు


2 లో

**న్యూస్ డెస్క్, 26 ఏప్రిల్ (ఇది కద నిజం):** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణ పనుల్లో నెలకొన్న స్తబ్దతను తొలగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. శనివారం అమరావతిలోని సీఆర్‌డీఏ కార్యాలయంలో పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెండో విడత భూ సమీకరణలో భాగంగా రాజధాని నిర్మాణానికి స్వచ్ఛందంగా భూములిచ్చిన రైతులకు వచ్చే నెల 1వ తేదీ నుంచి కౌలు సొమ్మును నేరుగా వారి ఖాతాల్లో జమ చేస్తామని ప్రకటించారు. రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ఆయన స్పష్టం చేశారు. అమరావతి అభివృద్ధి ప్రణాళికలో భాగంగా ఏడు గ్రామాల్లో సుమారు 16,667 ఎకరాల భూమిని సేకరిస్తున్నట్లు అధికారులు మంత్రికి వివరించారు. ఈ భూమిని ప్రధానంగా అంతర్జాతీయ క్రీడా నగరం, ఇన్నర్ రింగ్ రోడ్డు, రైల్వే లైన్, రైల్వే స్టేషన్ వంటి కీలక ప్రాజెక్టుల కోసం కేటాయించనున్నట్లు తెలిపారు.

Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
సోమవారం 27-04-2026

# తెలంగాణలో పొలిటికల్ హీట్ ....కేసీఆర్ రీ-ఎంట్రీతో బీఆర్ఎస్‌లో జోష్

న్యూస్ డెస్క్, 26 ఏప్రిల్ (ఇది కద నిజం): తెలంగాణ రాజకీయం మరోసారి సెగలు కక్కుతోంది. ప్రధాన పార్టీల మధ్య మాటల యుద్ధం మొదలైంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ బహిరంగ సభల ద్వారా సై అంటే సై అంటూ సవాళ్లు విసురుకోగా త్వరలోనే తెలంగాణ గడ్డపై ప్రధాని మోడీ టూర్ రాజకీయంగా నిప్పులు రాజేస్తోంది. ఓ వైపు కాంగ్రెస్, మరో వైపు బీజేపీ విమర్శల దాడికి సతమతం అవుతున్న బీఆర్ఎస్ కు గోరుచుట్టు మీద రోకటిపోటు అన్న చందంగా ఇప్పుడు కవిత పార్టీ కొత్త టెన్షన్ గా మారింది. కారు స్పీడ్‌కు తెలంగాణ రాష్ట్ర సేన పార్టీ ఏ మేరకు బ్రేకులు వేయగలుగుతుంది అనే విషయం పక్కన పెడితే బీఆర్ఎస్ ఇంటి గుట్టును కవిత ఏ మేరకు డ్యామేజ్ చేయబోతున్నారు అనేది గులాబీ శిబిరంలో ఆందోళన కలిగిస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో గులాబీ బాస్ కేసీఆర్ కీలక వ్యూహరచం చేస్తున్నట్లు తెలుస్తోంది.

**త్వరలో బస్సు యాత్రలు:**

రాష్ట్రంలో అధికారం కోల్పోయాక ప్రజాక్షేత్రానికి దూరంగా ఉంటున్న కేసీఆర్ దాదాపు ఏడాది విరామం తర్వాత మొన్నటి జగిత్యాల సభతో ప్రజల ముందుకు వచ్చారు. ఈ సభ ద్వారా ఆయన తిరిగి కమ్ బ్యాక్ ఇచ్చారనే జోష్ బీఆర్ఎస్ శ్రేణుల్లో కనిపిస్తోంది. ఇదే ఉత్సాహాన్ని కంటిన్యూ చేస్తూ, ప్రత్యర్థులకు చెక్ పెట్టేలా ఆయన మరో భారీ వ్యూహంతో ఉన్నట్లు తెలుస్తోంది. త్వరలోనే 119 నియోజకవర్గాల్లో కేసీఆర్ బస్సు యాత్ర నిర్వహించబోతున్నట్లు మాజీ మంత్రి హరీశ్ రావు చేసిన వ్యాఖ్యలు స్టేట్ పాలిటిక్స్ లో ఆసక్తిగా మారాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన హరీశ్ రావు.. మా పార్టీ అధినేత కేసీఆర్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో బస్సు యాత్ర చేపడతారని స్పష్టం చేశారు. ఇప్పటికే తాను పాదయాత్ర చేస్తానని కేటీఆర్ ప్రకటించగా ఇప్పుడు కేసీఆర్ బస్సు యాత్రకు ప్రణాళికలు వేస్తుండటం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. అయితే రాష్ట్రంలో ఎన్నికలకు మరో రెండున్నారేళ్ల కాలం మిగిలి ఉంది. దీంతో కేసీఆర్ బస్సు యాత్ర షెడ్యూల్ ఎప్పుడు ఉండబోతోంది అనేది సస్పెన్స్ గా మారింది.




**అందుకోసమే రేవంత్ రెడ్డి బీజేపీ నేతల వద్దకు:**

రాజకీయంగా బీఆర్ఎస్ తో పాటు కేసీఆర్, నన్ను బద్నాం చేసేందుకే పీసీ ఘోష్ కమిషన్ నివేదిక తయారైందని హరీశ్ రావు అన్నారు. ఈ కమిషన్ నివేదికపై ఒక వేళ హైకోర్టు తీర్పు మాకు వ్యతిరేకంగా వస్తే సుప్రీంకోర్టులో ఎస్ఎల్పీ వేయడం, అనుకూలంగా వస్తే కేవియట్ దాఖలు చేయాలనే ఢిల్లీ వెళ్లామని చెప్పారు. ఓటుకు నోటు కేసు ప్రభావితం చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి బీజేపీ నేతలను కలుస్తున్నారని ఆరోపించారు. ముందు రోజు రాత్రి రాహుల్ గాంధీని కలిసి ఆ మర్నాడు ఉదయమే బీజేపీ కేంద్ర మంత్రి ఇంట్లో అల్పాహారానికి వెళ్లారని ఆరోపించారు. సీనియర్ అడ్వకేట్లు దొరకకుండా ప్రభుత్వం బ్లాక్ చేస్తోందని మూడు కేసుల్లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా వాదించకుండా ఉండేందుకు ఒక సీనియర్ అడ్వకేట్ కు ఒక్కో కేసులో రూ. 30 లక్షలు చెల్లించారని ఆరోపించడం చర్చనీయాంశంగా మారింది.

## తెలంగాణలో ప్రారంభమైన తొలి విడత జనగణన ఆన్‌లైన్‌లో స్వీయ గణన చేసుకున్న గవర్నర్



న్యూస్ డెస్క్, 26 ఏప్రిల్ (ఇది కద నిజం): తెలంగాణ రాష్ట్రంలో 2027 జనాభా లెక్కల (సెన్సస్) తొలి విడత ప్రక్రియ ఆదివారం లాంఛనంగా ప్రారంభమైంది. రాష్ట్ర ప్రథమ పౌరుడైన గవర్నర్ శివప్రతాప్ శుక్లా ఆన్‌లైన్ విధానంలో తన వివరాలను నమోదు చేసుకోవడం ద్వారా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గవర్నర్‌తో పాటు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా అధికారుల సమక్షంలో 'సెల్ఫ్ ఎన్యూమరేషన్' (స్వీయ గణన) ద్వారా తన జనాభా లెక్కల వివరాలను నమోదు చేసుకున్నట్లు సమాచారం. ఈ సందర్భంగా వారు ఆదర్శంగా నిలవడమే కాకుండా, రాష్ట్ర ప్రజలకు కీలక పిలుపునిచ్చారు.

ప్రజలకు గవర్నర్, గవర్నర్ విజ్ఞప్తి..

పౌరులంతా తమ కుటుంబ వివరాలను సెల్ఫ్ ఎన్యూమరేషన్ విధానంలో నమోదు చేసుకోవాలని గవర్నర్ కోరారు. ఖచ్చితమైన, సమగ్రమైన జనాభా లెక్కల కోసం ప్రతి కుటుంబం భాగస్వామ్యం అత్యంత కీలకమని, ఏ ఒక్క ఇల్లూ లెక్కల్లోంచి తప్పిపోకూడదని గవర్నర్ స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న ఈ స్వీయ గణన ప్రక్రియలో తెలంగాణ రాష్ట్రాన్ని ప్రథమ స్థానంలో నిలిపేలా ప్రజలందరూ ముందుకు రావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు. 2027 సెన్సస్ కోసం ప్రభుత్వం కల్పిస్తున్న ఈ ఆన్‌లైన్ సదుపాయాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని, దేశ ప్రగతికి తోడ్పడే ఈ బృహత్తర కార్యక్రమంలో భాగస్వాములు కావాలని అధికారులు సైతం విజ్ఞప్తి చేస్తున్నారు.

## మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ 100 శాతం సబ్సిడీతో మరో కొత్త స్కీమ్

న్యూస్ డెస్క్, 26 ఏప్రిల్ (ఇది కద నిజం): తెలంగాణ రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల (బీసీ) మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. నైపుణ్యం కలిగిన బీసీ మహిళలకు స్వయం ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ప్రతి నియోజకవర్గంలో వెయ్యి మంది మహిళలకు 100 శాతం సబ్సిడీతో అత్యాధునిక ఆటోమేటిక్ కుట్టు మిషన్ల పంపిణీ చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పథకం అమలుపై బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తాజాగా ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ సెక్రటరీ బాలమయాదేవి, బీసీ కార్పొరేషన్ ఎండీ మల్లయ్య బట్టు తదితరులు పాల్గొన్నారు.

త్వరలోనే అప్లికేషన్లు:

ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బలహీన వర్గాల పక్షాన మహిళలకు స్వయం ఉపాధి కల్పించడానికి ప్రతి నియోజకవర్గానికి 1000 మంది మహిళలకు కుట్టు మిషన్లు 100 శాతం సబ్సిడీతో మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. ఇందుకు సంబంధించి త్వరలోనే అప్లికేషన్ స్వీకరించి జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో ఎంపిక ప్రక్రియ జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి సూచన మేరకు బలహీన వర్గాల మహిళలకు ఉపాధి అవకాశాలు మెరుగుపరచడానికి ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. నియోజకవర్గానికి వెయ్యి మంది మహిళలకు చొప్పున స్వయం ఉపాధి పెంచుకొని ఆర్థికంగా ఆసరాగా ఎదగడానికి ఉపయోగపడుతుందని చెప్పారు. బలహీన వర్గాల శాఖ పక్షాన నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు పెంచడంతోపాటు, స్కిల్ డెవలప్మెంట్ లాంటి కార్యక్రమాలు చేయడానికి శాఖ ప్రణాళికలు చేస్తుందని తెలిపారు.

## రాత్రికిరాత్రే మారిన పరిణామాలు ప్లాన్ ఏ నుంచి ప్లాన్ బీకి కవిత

మొదటి పేజీ తరువాయి




మధ్యలో కొన్ని టెక్నికల్ అంశాలపై సీఈసీ అభ్యంతరాలు తెలిపినా వాటిని కరెక్షన్ చేసి మరోసారి సమర్పించారు. అయినప్పటికీ సీఈసీ నుంచి అనుమతి రాలేదు. దాంతో కవిత గత నెలలో ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు సైతం పార్టీ ప్రాసెస్‌ను వేగవంతం చేయాలని సీఈసీని ఆదేశించింది. అయినప్పటికీ.. సీఈసీ నుంచి అనుమతి దక్కలేదు. పలు సాంకేతిక కారణాల వల్ల ఈ ప్రతిపాదన నిలిచిపోయినట్లు తెలుస్తోంది. దీంతో కవిత టీమ్ వెంటనే ప్రత్యామ్నాయ మార్గాన్ని ఎంచుకున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతున్నది.

అందుకే తెరమీదకు టీఆర్ఎస్..

ఈ పరిణామాల మధ్య రాత్రికిరాత్రే పార్టీ పేరును మారుస్తూ కవిత నిర్ణయం తీసుకున్నారని తెలిసింది. రాత్రి 3.30 గంటల ప్రాంతంలో ప్లాన్ బిని అమలు చేసేలా కార్యకర్తలకు సూచించారని పార్టీ వర్గాలు తెలిపాయి. దాంతో అప్పటికే జాగృతి కార్యకర్త పేరిట రిజిష్టర్ అయి ఉన్న 'తెలంగాణ రాష్ట్ర సేన' పేరును తెరమీదకు తెచ్చారని సమాచారం. దాంతో అదే పేరును ఫైనల్ చేస్తే ఒక్క రాత్రిలోనే కీలక నిర్ణయం తీసుకుని పార్టీ పేరును టీఆర్ఎస్‌ను ప్రకటించినట్లు ప్రచారం జరుగుతున్నది. రాజకీయ పార్టీగా వినియోగించేందుకు సడెన్‌గా వ్యూహం మార్చినట్లు తెలిసింది. అందుకే.. పార్టీ జెండాను సైతం ఏర్పాటు చేయలేకపోయారన్న ప్రచారం నడుస్తున్నది. అలాగే అత్యంత కీలకమైన ఎన్నికల గుర్తును సైతం కవిత ప్రకటించలేదు. ఇవన్నీ చివరి నిమిషంలో తీసుకున్న నిర్ణయాలే అని తెలిసింది. మరోవైపు.. తెలంగాణ రాష్ట్ర సేన పార్టీకి సంబంధించి పార్టీ ప్రకటన సందర్భంగా బ్యాక్‌గ్రౌండ్‌లో ఎల్లో కలర్.. బ్లూ కలర్‌లో తెలంగాణ మ్యాప్‌ను చూపించారు. అంటే జెండా కలర్ అవే అని స్పష్టం అయింది. కానీ, జెండాను మాత్రం అధికారికంగా సభా వేదికపై కవిత ఆవిష్కరించకపోవడం అందరిలోనూ చర్చకు దారితీసింది.

## ట్రంప్‌పై కాల్పులు స్పందించిన ప్రధాని మోదీ

న్యూస్ డెస్క్, 26 ఏప్రిల్ (ఇది కద నిజం): అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌పై హోటల్‌లో జరిగిన కాల్పుల ఘటనపై దేశ ప్రధాని మోదీ స్పందించారు. ప్రజాస్వామ్యంలో హింసకు తావులేదన్నారు. హింసను ప్రతి ఒక్కరు నిస్సందేహంగా ఖండించాలన్నారు. ఈ ఘటనలో ట్రంప్, మెలానియా, జేడీ వాన్స్ క్షేమంగా ఉండటంతో ఊరట చెందామన్నారు. కాగా, ట్రంప్‌పై హత్యాయత్నం కలకలం రేపింది. వాషింగ్టన్ హిల్టన్ హోటల్‌లో నిర్వహించిన వైట్ హౌస్ కరస్పాండెంట్స్ డిన్నర్‌లో దుండగుడు కాల్పులు జరిపాడు. సుమారు 5 నుంచి 8రౌండ్లు కాల్పులు జరిపినట్లు తెలిసింది. వెంటనే స్పందించిన సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు ట్రంప్, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్, విదేశాంగ మంత్రి మార్కో రూబియో సహా పలువురు కీలక నేతలను అక్కడి నుంచి సురక్షిత ప్రాంతానికి తరలించారు.

కాగా, ఈ ఘటన జరిగిన కొద్దిసేపటికే ట్రంప్ తన సోషల్ మీడియా ఖాతా 'ట్రూత్'లో పోస్ట్ చేస్తూ దీనిని 'ఒక అద్భుతమైన సాయంత్రం' అని అభివర్ణించారు. సీక్రెట్ సర్వీస్, లా ఎన్‌ఫోర్స్‌మెంట్ వేగంగా, ధైర్యంగా అద్భుతంగా పనిచేశాయని ప్రశంచారు. షూటర్‌ను అదుపులోకి తీసుకున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం కొనసాగాలని తాను కోరుకుంటున్నానని, అయితే తాను పూర్తిగా లా ఎన్‌ఫోర్స్‌మెంట్ మార్గదర్శకాలను పాటిస్తానన్నారు. ఈ ఘటనలో ట్రంప్ కు ఎలాంటి గాయాలు కాలేదు. ఈ వెంట్లో పాల్గొన్న వందాలది మంది టేబుళ్ల కింద దాక్కొని ప్రాణాలను కాపాడుకున్నారు.

## మండల స్థాయికి ప్రజావాణి సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

మొదటి పేజీ తరువాయి

వెంటనే రెవెన్యూ డివిజన్ స్థాయిలో ప్రజావాణి ప్రారంభించాలని తరువాత దశలో మండల స్థాయికి ప్రజావాణిని విస్తరించాలని సూచించారు.

ప్రజావాణిలో అప్పీల్ వ్యవస్థ:

ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి అన్ని స్థాయిల్లో అధికారులకు పూర్తి అధికారాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ఆదేశించారు. ప్రజలు ఇచ్చే ప్రతి ఫిర్యాదును నమోదు చేయాలని, సంబంధిత విభాగాలకు పంపించాలన్నారు. పరిష్కార పురోగతిని అర్జీదారునికి తెలియజేయాలని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఫిర్యాదుల పరిష్కారానికి నిర్ణీత గడువులు ఉండాలని, ఆలస్యం జరగకూడదని చెప్పారు. ఫిర్యాదుల నమోదు, ట్రాకింగ్, పరిష్కారానికి ఏకీకృత డిజిటల్ ప్లాట్‌ఫాం అభివృద్ధి చేయాలని ఆదేశించారు. జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో రియల్ టైమ్ మానిటరింగ్ ఉండాలని సూచించారు. ప్రతి స్థాయిలో ప్రజావాణికి ప్రత్యేకంగా నోడల్ అధికారులను నియమించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రతి జిల్లాలోనూ, ప్రతి శాఖలో ప్రత్యేక ప్రజావాణి విభాగాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఒకస్థాయిలో పరిష్కారం కాకపోతే, పైస్థాయి అధికారికి అర్జీ అందేలా ఆటో ఎస్కలేషన్ వ్యవస్థను అమలు చేయాలని చెప్పారు. అవసరమైతే అప్పీల్ వ్యవస్థను ప్రవేశపెట్టాలని సూచించారు.

బాధ్యులుగా అధికారులు:

ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియలో ఎలాంటి రాజీ ఉండకూడదని సీఎం స్పష్టం చేశారు. జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. పెండింగ్ ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. డ్యాష్‌బోర్డ్ ద్వారా పరిష్కార పురోగతి తెలుసుకునే వీలుండాలని, ఎక్కడైనా ఆలస్యం జరిగితే సంబంధిత అధికారులను బాధ్యులను చేయాలని చెప్పారు. ప్రజావాణి సేవలను వికేంద్రీకరించటంతో జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలో పెండింగ్ అర్జీల సంఖ్య తగ్గుతుందని, కిందిస్థాయిలోనే కొన్ని పరిష్కరించే వీలుంటుందని సీఎం అభిప్రాయపడ్డారు. ప్రజలకు నమ్మకంగా ఉండేలా ప్రజావాణి సేవలు అందించాలని సూచించారు.

ప్రజాభవన్‌లో విజయవంతంగా..

ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన మరుసటి రోజే 2023 డిసెంబర్ 8వ తేదీన ప్రజావాణి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. అప్పటి నుంచి ఇప్పటివరకు ప్రతి మంగళవారం, శుక్రవారం మహాత్మా జ్యోతిభా ఫూలే ప్రజా భవన్లో ప్రజావాణి విజయవంతంగా అమలవుతోంది. అన్ని విభాగాలకు చెందిన అధికారులు అక్కడికక్కడే ప్రజలు ఇచ్చే అర్జీలు, దరఖాస్తులను స్వీకరించి వేగవంతంగా వాటిని పరిష్కరించే చర్యలు చేపడుతున్నారు. జిల్లా స్థాయిలోనూ కలెక్టర్ల అధ్వర్యంలో ప్రతి వారం ప్రజావాణి నిర్వహిస్తున్నారు.

## అమరావతి రైతులకు తీపి కబురు మే 1 నుంచి అకౌంట్లలోకి డబ్బులు



న్యూస్ డెస్క్, 26 ఏప్రిల్ (ఇది కద నిజం): ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణ పనుల్లో నెలకొన్న స్తబ్దతను తొలగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. శనివారం అమరావతిలోని సీఆర్‌డీఏ కార్యాలయంలో పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెండో విడత భూ సమీకరణలో భాగంగా రాజధాని నిర్మాణానికి స్వచ్ఛందంగా భూములిచ్చిన రైతులకు వచ్చే నెల 1వ తేదీ నుంచి కౌలు సొమ్మును నేరుగా వారి ఖాతాల్లో జమ చేస్తామని ప్రకటించారు. రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ఆయన స్పష్టం చేశారు.

అమరావతి అభివృద్ధి ప్రణాళికలో భాగంగా ఏడు గ్రామాల్లో సుమారు 16,667 ఎకరాల భూమిని సేకరిస్తున్నట్లు అధికారులు మంత్రికి వివరించారు. ఈ భూమిని ప్రధానంగా అంతర్జాతీయ క్రీడా నగరం, ఇన్నర్ రింగ్ రోడ్డు, రైల్వే లైన్, రైల్వే స్టేషన్ వంటి కీలక ప్రాజెక్టుల కోసం కేటాయించనున్నట్లు తెలిపారు. మొత్తం ఎనిమిది ల్యాండ్ పూలింగ్ యూనిట్ల ద్వారా జరుగుతున్న ఈ ప్రక్రియను ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. భూ సమీకరణలో తలెత్తే న్యాయపరమైన లేదా సాంకేతిక సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.

రాజధాని ప్రాంతంలోని 29 గ్రామాల్లో భవన నిర్మాణాలకు సంబంధించిన ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్ పెంపుపై ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. పట్టణ ప్రణాళిక విభాగం డైరెక్టర్ నేతృత్వంలోని కమిటీ ప్రస్తుతం దీనిపై క్షేత్రస్థాయిలో అధ్యయనం చేస్తోందని మంత్రి తెలిపారు. రాజధానిలో బహుళ అంతస్తుల నిర్మాణాలు, వాణిజ్య సముదాయాల ఏర్పాటుకు ఎఫ్ఎస్ఐ పెంపు ఎంతో దోహదపడుతుందని భావిస్తున్నారు. ఈ కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా తుది నిర్ణయం తీసుకోనున్నట్లు ఆయన వెల్లడించారు.

పట్టణాల్లో పారిశుధ్య నిర్వహణపై కూడా మంత్రి నారాయణ కీలక ఆదేశాలు జారీ చేశారు. వివిధ పురపాలక, నగరపాలక సంస్థల్లో ఉన్న డంపింగ్ యార్డుల్లో వ్యర్థాలను వెంటనే తొలగించాలని ప్రైవేట్ ఏజెన్సీలను ఆదేశించారు. పేరుకుపోయిన ఘన వ్యర్థాల నుంచి బయో గ్యాస్ ఉత్పత్తి చేసే ప్లాంట్ల ఏర్పాటు పనులను యుద్ధప్రాతిపదికన ప్రారంభించాలని సూచించారు. ఆధునిక సాంకేతికతను ఉపయోగించి నగరాలను కాలుష్య రహితంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యేలు, సీఆర్‌డీఏ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## "కల్వకుంట్ల ఫ్యామిలీ బ్రాంచ్"

### కవిత కొత్త పార్టీపై రఘునందన్ రావు సెటైర్లు



న్యూస్ డెస్క్, 26 ఏప్రిల్ (ఇది కద నిజం): కల్వకుంట్ల కవిత కొత్త పార్టీ ప్రకటనపై బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఘాటుగా స్పందించారు. కల్వకుంట్ల కుటుంబం నుంచి కవిత ఒక కొత్త బ్రాంచ్‌ను ప్రారంభించారని రఘునందన్ రావు ఎద్దేవా చేశారు. ఆమె పార్టీ జెండా రంగులను చూస్తుంటేనే ఆమె అనుసరిస్తున్న విధానం స్పష్టమవుతోందన్నారు. తెలుగుదేశం పార్టీ నుంచి పసుపు రంగును, వైసీపీ నుంచి బ్లూ కలర్ ను, జనసేన పార్టీ పేరులోని 'సేన'ను కాపీ కొట్టారని విమర్శించారు. చివరకు తన తండ్రి స్థాపించిన టీఆర్ఎస్ నుంచి 'TR'ను కూడా తీసుకున్నారన్నారు.

రాజకీయ స్వార్థం కోసమే కొత్త పార్టీ

కవిత తనను తాను తెలంగాణ 'అమ్మ'గా, జయలలిత స్థాయి నేతగా ఊహించుకుంటున్నారని రఘునందన్ రావు వ్యాఖ్యానించారు. కేవలం ముఖ్యమంత్రి కావాలనే కలతోనే ఈ పార్టీని స్థాపించారని, ఈ పార్టీ వల్ల తెలంగాణకు ఎలాంటి ప్రయోజనం ఉండబోదని స్పష్టం చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం వద్ద నమోదైన 6201 పార్టీలలో ఇది కూడా ఒకటిగా మిగిలిపోతుందన్నారు. బీఆర్ఎస్ పార్టీతో తెలంగాణ ఆత్మ చచ్చిపోయిందని కవిత వ్యాఖ్యానించడాన్ని రఘునందన్ రావు తప్పుబట్టారు. స్వయంగా తన కుమార్తె వేసిన ఈ ప్రశ్నలకు కేసీఆర్ ఏం సమాధానం చెబుతారో చూడాలన్నారు. కవిత వెనుక అదృష్ట హస్తం ఉందని

## అణురంగంలో చారిత్రక విజయం

### డిజిటల్ జనగణనపై ప్రధాని మోదీ కీలక పిలుపు



న్యూస్ డెస్క్, 26 ఏప్రిల్ (ఇది కద నిజం): తమిళనాడులోని కల్పకంలో ఉన్న ఫాస్ట్ బ్రీడర్ న్యూక్లియర్ రియాక్టర్ 'క్రిటికాలిటీ' (పూర్తిస్థాయి స్వయం శక్తితో పనిచేయడం) దశకు చేరుకోవడంపై ప్రధాని హర్షం వ్యక్తం చేశారు. ఏప్రిల్ 6న జరిగిన ఈ పరిణామం భారత అణు శాస్త్రవేత్తల ప్రతిభకు నిదర్శనమని ఆయన కొనియాడారు. పూర్తిగా స్వదేశీ సాంకేతికతతో ఈ రియాక్టర్‌ను రూపొందించడం గర్వకారణమని, ఇది వికసిత భారత్ లక్ష్యానికి ఇంధన రంగం నుంచి గొప్ప బలాన్ని ఇస్తుందని చెప్పారు. 2024 మార్చిలో ఈ రియాక్టర్ లోడింగ్ ప్రక్రియను స్వయంగా చూసే అవకాశం తనకు లభించిందని గుర్తుచేసుకున్న మోదీ, అణు రంగ పురోగతి వల్ల ఆరోగ్యం, పరిశ్రమలు, వ్యవసాయ రంగాల్లో విప్లవాత్మక మార్పులు వస్తాయన్నారు.

పవన విద్యుత్‌లో 56 గిగావాట్ల మైలురాయి

పర్యావరణ హితమైన విద్యుత్ ఉత్పత్తిలో భారత్ దూసుకుపోతోందని ప్రధాని తెలిపారు. దేశ పవన విద్యుత్ సామర్థ్యం ప్రస్తుతం 56 గిగావాట్లకు చేరిందని, కేవలం గత ఒక్క ఏడాదిలోనే 6 గిగావాట్ల అదనపు సామర్థ్యాన్ని పెంచుకున్నామని వివరించారు. భవిష్యత్తు అవసరాల కోసం సౌర, పవన శక్తిపై మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు.

డిజిటల్ జనగణన-2027కు సహకరించండి

దేశంలో ప్రారంభం కానున్న 2027 జనగణన కార్యక్రమంలో పౌరులంతా ఉత్సాహంగా పాల్గొనాలని ప్రధాని కోరారు. ఇది ప్రభుత్వ విధి మాత్రమే కాదని, బాధ్యతాయుతమైన పౌరుల కర్తవ్యమని పేర్కొన్నారు. ఈసారి జనగణన పూర్తిగా డిజిటల్ రూపంలో ఉంటుందని, ఎన్యుమరేటర్లు మొబైల్ యాప్ ద్వారా వివరాలు సేకరిస్తారని తెలిపారు. ప్రజలు తమ వివరాలను తామే నమోదు చేసుకునేందుకు 'సెల్ఫ్ ఎన్యుమరేషన్' సదుపాయం కల్పించామని, దీనివల్ల సమయం ఆదా అవుతుందని సూచించారు. సేకరించిన సమాచారం అత్యంత రహస్యంగా, భద్రంగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు.

వెదురు ఉత్పత్తుల ప్రోత్సాహం - అంతర్జాతీయ గుర్తింపు

ఈశాన్య రాష్ట్రాల కళాకారులకు అండగా నిలిచేందుకు ప్రజలందరూ కనీసం ఒక వెదురు వస్తువునైనా కొనుగోలు చేయాలని లేదా బహుమతులుగా ఇవ్వాలని మోదీ కోరారు. అలాగే.. బ్రెజిల్‌లో జరిగిన అంతర్జాతీయ జున్ను పోటీల్లో రెండు భారతీయ బ్రాండ్లు అవార్డులు సాధించడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. భారతీయ పాడి ఉత్పత్తుల రుచి ఇప్పుడు అంతర్జాతీయ వేదికలపై గుర్తింపు పొందుతోందని ప్రశంసించారు.

చిలీలో బౌద్ధ ప్రచారం.. బుద్ధ పూర్ణిమ శుభాకాంక్షలు

త్వరలో రానున్న బుద్ధ పూర్ణిమ సందర్భంగా ముందస్తు శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని, ప్రస్తుత అశాంతి కాలంలో బుద్ధుడి శాంతి మంత్రం ఎంతో అవసరమన్నారు. లడఖ్‌కు చెందిన ద్రుబ్‌పోన్ ఓట్జెర్ రిన్‌పోచె అనే వ్యక్తి దక్షిణ అమెరికాలోని చిలీ దేశంలో బౌద్ధ బోధనలను వ్యాప్తి చేస్తూ, అక్కడ స్థూపాలను నిర్మిస్తున్నారని అభినందించారు. అంతర్జాతీయ స్థాయిలో భారతీయ ఆధ్యాత్మికత వెలుగులు విరజిమ్ముతుండటం గర్వకారణమని ప్రధాని పేర్కొన్నారు.

Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
సోమవారం 27-04-2026

## యువత దృష్టి నూతన ఆవిష్కరణలపైనే ఉండాలి: 'మన్ కీ బాత్'లో ప్రధాని పిలుపు



ఇది కద నిజం,అత్తాపూర్:భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రసంగించిన 133వ 'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని ఆదివారం అత్తాపూర్ డివిజన్ హైదర్‌గూడలోని బూత్ నంబర్ 210 అధ్యక్షులు పొట్ట అనిల్ నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలతో కలిసి ప్రధాని ప్రసంగాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ దేశ ప్రగతిలో విజ్ఞాన శాస్త్రం పోషిస్తున్న కీలక పాత్రను నొక్కి చెప్పారు. ముఖ్యంగా భారత సివిల్ న్యూక్లియర్ ప్రోగ్రాం సాధిస్తున్న విజయాలను ఆయన కొనియాడారు. తమిళనాడులోని కల్పక్కంలో గల 'ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్' క్రిటికలిటీని సాధించి, దేశ గౌరవాన్ని ప్రపంచస్థాయిలో పెంచిందని ప్రధాని హర్షం వ్యక్తం చేశారు. ఈ అణు ఇంధన కార్యక్రమం ద్వారా పారిశ్రామిక వృద్ధి, విద్యుత్ రంగం, ఆరోగ్య సంరక్షణ మరియు వ్యవసాయ రంగాల్లో విప్లవాత్మక మార్పులు వస్తాయని ఆయన వివరించారు. స్వచ్ఛ ఇంధనం, నూతన ఆవిష్కరణలు, పర్యావరణ పరిరక్షణ మరియు డిజిటల్ సాధికారతపై దేశ యువత దృష్టి సారించాలని ఈ ఎపిసోడ్ ద్వారా ప్రధాని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బిజెపి ఆఫీస్ సెక్రటరీ సాబాధ విజయ్ కుమార్, అత్తాపూర్ డివిజన్ బిజెపి కార్యదర్శి పొట్ట గాయత్రి, 238 బూత్ క్రియాశీల సభ్యురాలు సాబాద స్వప్న మరియు ఇతర బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# పిట్లంలో ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు

ఇది కద నిజం, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా, ఏప్రిల్ 26: కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలో ఆర్యవైశ్యుల కులదేవత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలను ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. పిట్లం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక సంఘ భవనంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు కుటుంబ సమేతంగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కమిటీ అధ్యక్షుడు గంగ ప్రవీణ్ గుప్తా, మండల కమిటీ అధ్యక్షుడు బొడ్ల రాజు గుప్తా, మరియు మహిళా కమిటీ అధ్యక్షురాలు ఉడుగుల ప్రేమల గుప్తా మాట్లాడుతూ లోక కల్యాణం కోసం, సామాజిక ఐక్యత కోసం వాసవి మాత చూపిన మార్గం ఆచరణీయమని కొనియాడారు. ఆర్యవైశ్యులందరూ ఐక్యమత్యంతో ఉండి సమాజ సేవలో ముందుండాలని వారు పిలుపునిచ్చారు. ఆలయ ప్రాంగణం వాసవి మాత జయజయధ్వానాలతో మారుమోగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

## ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఆత్మహత్యాయత్నం.. ఒకరి మృతి



ఖమ్మం: ఖమ్మం నగరంలో విషాద ఘటన చోటుచేసుకుంది. మామిళ్లగూడెంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు పురుగుల మందు తాగారు. వెంటనే గుర్తించిన స్థానికులు వారిని ఆస్పత్రికి తరలించారు. వీరిలో ఒకరు మృతి చెందగా.. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి తత్వం యువతకు మార్గదర్శకం

# ఉత్తమ సమాజ నిర్మాణమే జై స్వరాజ్ లక్ష్యం

### ఆరాధనోత్సవాల్లో జై స్వరాజ్ పార్టీ అధినేత కాసాని శ్రీనివాసరావు గౌడ

ఇది కద నిజం:తెలుగు భూమి గర్వించదగిన మహాయోగి పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి తత్వం ఈనాటి యువతకు ఎంతో అవసరమని జై స్వరాజ్ పార్టీ అధినేత కాసాని శ్రీనివాసరావు గౌడ పేర్కొన్నారు. వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధనోత్సవాల సందర్భంగా హైదరాబాద్లోని సరూర్ నగర్ మున్సిపల్ గ్రౌండ్లో విశ్వ కర్మ జేఏసీ చైర్మన్ రాయబండి పాండురంగ చారి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వీరబ్రహ్మేంద్ర స్వామి కేవలం భవిష్యవాణి చెప్పిన మహర్షి మాత్రమే కాదని, సమాజంలో సమానత్వం, నీతి, ధర్మం స్థాపనకు మార్గం చూపిన తత్వవేత్త అని ఆయన తెలిపారు. కుల, మత భేదాలు లేకుండా ప్రతి మనిషి సమానమే అనే సందేశం ఆయన తత్వంలో ప్రధానంగా కనిపిస్తుందని కేఎస్ఆర్ గౌడ చెప్పారు. ఈనాటి యువత ఆధునికత పేరుతో మూలాలను కోల్పోతున్న సందర్భంలో, వీరబ్రహ్మం గారి బోధనలు వారికి సరైన దిశానిర్దేశం చేస్తాయని కాసాని అభిప్రాయపడ్డారు. కష్టకాలాల్లో ధైర్యంగా నిలబడటం, నిజాయితీతో జీవించడం, సమాజానికి సేవ చేయడం వంటి విలువలు ఆయన తత్వంలో నిక్షిప్తమై ఉన్నాయని తెలిపారు. జై స్వరాజ్ పార్టీ సమాజంలో న్యాయం, సమానత్వం, స్వీయగౌరవం నెలకొల్పేందుకు కృషి చేస్తోందని, ఇది వీరబ్రహ్మేంద్ర స్వామి ఆశయాలకు అనుగుణంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. "యువత మారితే దేశం మారుతుంది. యువతలో చైతన్యం తీసుకురావడమే నిజమైన రాజకీయ ధర్మం" అని కాసాని అన్నారు. ఈ నేపథ్యంలో జై స్వరాజ్ పార్టీ యువతకు వీరబ్రహ్మం తత్వం పరిచయం చేయడానికి ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతుందని వెల్లడించారు. చివరగా, సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, ధార్మికత పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పాండురంగ చారి మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా వీరబ్రహ్మేంద్ర స్వామి తత్వాన్ని ఆచరించాలని, ఆయన చూపిన మార్గంలో నడిచి తమ జీవితాలను చరితార్థం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కాసాని శ్రీనివాసరావు గౌడను కమిటీ సభ్యులు శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఎల్పీ వ్యవస్థాపక అధ్యక్షుడు నల్లా సూర్యప్రకాష్, మల్లాచారి, ద్రోణాచారి, కృపాచారి, ఘోర శ్యాం తదితరులు పాల్గొన్నారు.



## సికింద్రాబాద్ శ్రేణులకు ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ దిశానిర్దేశం



ఇది కద నిజం, సికింద్రాబాద్, ఏప్రిల్ 26: భారత రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భవించి 25 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా, సోమవారం (ఏప్రిల్ 27న) నియోజకవర్గవ్యాప్తంగా రజతోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ళ పద్మారావు గౌడ్ పిలుపునిచ్చారు. పార్టీ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను పండుగ వాతావరణంలో చేపట్టాలని ఆయన సూచించారు.ఈ మేరకు సీతాఫలమండీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన మాజీ కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు, మహిళా నేతలు, ఉద్యమకారులు మరియు అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున ఈ వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. పాతికేళ్ల పార్టీ ప్రస్థానాన్ని, సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా ఈ కార్యక్రమాలు ఉండాలని పద్మారావు గౌడ్ ఆకాంక్షించారు.

# ఫీజు బకాయిలు విడుదల చేయాలి

### టీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో 'ఫీజు పోరుబాటు' పోస్టర్ ఆవిష్కరణ




ఇది కద నిజం,సికింద్రాబాద్: రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ టీఆర్ఎస్వీ ప్రతిష్టాత్మకంగా చేపట్టబోయే 'ఫీజు పోరుబాటు' కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను సికింద్రాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు, మాజీ ఉపసభాపతి తీగుల పద్మరావు గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం టీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపట్టబోతున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వం స్పందించి బకాయిలు విడుదల చేసే వరకు ఈ పోరాటం కొనసాగుతుందని, విద్యార్థి లోకం ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. త్వరలోనే ఈ పోరుబాటు కార్యాచరణను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లనున్నట్లు ఈ సందర్భంగా నాయకులు వెల్లడించారు.

## ఏడుపాయల వనదుర్గ మాత ఆలయం ప్రాంగణంలో సహస్ర జన్మదిన వేడుకలు



ఇది కద నిజం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా, ఏప్రిల్ 26: కామారెడ్డి జిల్లా పిట్లం మండల గ్రామ సర్పంచ్ కుమ్మరి చంద్రశేఖర్ ఏడుపాయల వనదుర్గ మాత ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలోని సూర్య గెస్ట్ హౌస్ లో నిర్వహించిన హైదరాబాద్ రవి లక్ష్మి హైదరాబాద్ వారి పుత్రిక చిన్నారి సహస్ర జన్మదిన ఉత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకుడు బోడాల నవీన్, హెడ్మాస్టర్ కుమ్మరి కృష్ణతో బిసి రాజ్యాధికార సమితి కామారెడ్డి జిల్లా అధ్యక్షులు కుమ్మరి యాదగిరి పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి మాత ఆశీర్వాదాలు పొందారు.

## రాజేంద్రనగర్‌లో మేడే గోడ పత్రిక ఆవిష్కరణ




ఇది కద నిజం, రాజేంద్రనగర్, ఏప్రిల్ 26: రాజేంద్రనగర్ మండల కేంద్రంలోని లేబర్ అడ్డా వద్ద ఏఐటీయూసీ మండల సమితి ఆధ్వర్యంలో 141వ మేడే గోడ పత్రికను ఘనంగా ఆవిష్కరించారు. మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎండి సలీం మరియు సయ్యద్ ఖాజా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ తెలంగాణ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు పుస్తకాల నర్సింగ్ రావు, సిపిఐ మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.ఏ. రియాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం మేడే స్ఫూర్తితో పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. 141వ మేడే ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యాలయ కార్యదర్శి ఈ. సత్యం, సిపిఐ చింతల్ మెట్ కార్యదర్శి ఎండి సాబీర్, ఏఐటీయూసీ సీనియర్ నాయకులు అలీ భాయ్, సయ్యద్ సలీం, దర్శనాల శ్రీనివాస్, మహేష్, బంటి, అంజయ్య, పెద్ద సంఖ్యలో భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఎక్కడా పెట్రోల్, డీజిల్ కొరత లేదు

- కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు
- కేవలం 15 బంకుల్లో మాత్రమే ఆయిల్ లేదు
- మీడియాతో జేసీ వెంకటేశ్వర్లు



నెల్లూరు జిల్లా కలెక్టరేట్(ఇది కద నిజం):-నెల్లూరు జిల్లాలో ఎక్కడా కూడా పెట్రోల్, డీజిల్ కొరత లేదని, అసత్య ప్రచారాలను నమ్మి వాహనదారులు ఆందోళన చెందవద్దని జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు సూచించారు.

ఆదివారం సాయంత్రం కలెక్టరేట్‌లోని శంకరన్ సమావేశ మందిరంలో, జిల్లాలో ఇంధన కొరత ఉందంటూ వస్తున్న అపోహలపై డీఎస్ఓ లీలారాణితో కలిసి జాయింట్ కలెక్టర్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని మొత్తం 243 పెట్రోల్ పంపుల్లో సరిపడా పెట్రోల్, డీజిల్ నిల్వలు అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, పౌర సరఫరాల కమిషనర్ ఆదేశాల మేరకు ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ఎక్కడా కొరత లేకుండా నిరంతర సరఫరా కొనసాగించాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం ఆయిల్ కంపెనీల వద్ద తగినంత నిల్వలు ఉన్నాయని చెప్పారు.జిల్లాలో ఇంధన సరఫరా సక్రమంగా కొనసాగుతున్నప్పటికీ, కొరత ఉందనే అపోహల కారణంగా కొన్ని పెట్రోల్ బంకుల్లో రద్దీ కనిపిస్తున్నదని పేర్కొన్నారు. వినియోగదారులు అవసరమైన మేరకు మాత్రమే పెట్రోల్, డీజిల్ తీసుకోవాలని సూచించారు. క్యాన్‌లు, బాటిల్స్‌లో పెట్రోల్, డీజిల్ నింపడం నిషేధించబడినదని, అటువంటి చర్యలు ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉన్నందున ప్రజలు సహకరించాలని కోరారు. వ్యవసాయం, ఆక్వా రంగాలకు అవసరమైన డీజిల్ సరఫరా నిరంతరంగా ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.జిల్లాలోని ప్రతి రీఫిల్లింగ్ స్టేషన్‌ను పర్యవేక్షించేందుకు తహసీల్దార్లు, పౌర సరఫరాల ఉప తహసీల్దార్లను నియమించి నిల్వల పరిస్థితిని నిరంతరం పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఆయిల్ కంపెనీలు అప్పు ప్రాతిపదికన సరఫరా చేయని కారణంగా జిల్లాలోని 15 పెట్రోల్ బంకుల్లో మాత్రమే తాత్కాలికంగా ఇంధనం అందుబాటులో లేదని, మిగిలిన అన్ని బంకుల్లో సరిపడా నిల్వలు ఉన్నాయని స్పష్టం చేశారు.ఏ పెట్రోల్ బంక్ యాజమాన్యం నో-స్టాక్ బోర్డులు పెట్టినా లేదా కృత్రిమ కొరత సృష్టించేందుకు ప్రయత్నించినా కఠిన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని జేసీ హెచ్చరించారు. వినియోగదారులు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా 9492273897 ఫోన్ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఏఎస్ఓ లక్ష్మీనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

## మా టైమ్ స్టార్ట్ అయింది... కవిత సంచలన వ్యాఖ్యలు



ఇది కద నిజం: తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్) ఆవిర్భావం తర్వాత మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా రాజకీయ వ్యాఖ్యలు చేశారు. పార్టీ స్థాపించి విజయవంతంగా ప్రయాణాన్ని కొనసాగిస్తున్న తరుణంలో ఆమె చేసిన ఈ పోస్ట్, అటు అధికార కాంగ్రెస్ పార్టీకి ఇటు విపక్షాలకు ఒక బలమైన హెచ్చరికగా కనిపిస్తోంది. "మీ టైమ్ పూర్తయింది.. మా టైమ్ మొదలైంది" అంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు క్యాడర్ లో కొత్త ఉత్సాహాన్ని నింపడమే కాకుండా, రాబోయే రోజుల్లో పార్టీ మరింత దూకుడుగా వ్యవహరించబోతుందనే సంకేతాలను స్పష్టంగా పంపాయి.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది కాలంలోనే ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని, మళ్ళీ ప్రజలంతా మార్పు కోరుకుంటున్నారని ఆమె పరోక్షంగా సూచించారు. పార్టీ ఆవిర్భావ వేడుకల వేళ ఆమె చేసిన ఈ ప్రకటన, కేవలం శుభాకాంక్షలకే పరిమితం కాకుండా రాజకీయ ప్రత్యర్థులపై విసిరిన ఒక సవాల్‌గా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ముఖ్యంగా గత కొన్ని నెలలుగా రాజకీయంగా అనేక పరిణామాలను ఎదుర్కొన్న కవిత, ఇప్పుడు పూర్తి ఆత్మవిశ్వాసంతో ప్రజల్లోకి వస్తున్నట్లు ఈ వ్యాఖ్యల ద్వారా అర్థమవుతోంది. "టైమ్" గురించి ఆమె చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతుండటంతో, అభిమానులు దీనిని రీట్వీట్ చేస్తూ ప్రభుత్వంపై విమర్శలకు పదును పెడుతున్నారు.రాష్ట్రవ్యాప్తంగా పార్టీ సభ్యులు ఆవిర్భావం జరుపుకుంటున్న తరుణంలో, నాయకత్వ స్థాయి నుండి ఇటువంటి గట్టి సందేశం రావడం కార్యకర్తలకు కొండంత అండగా నిలిచింది. ప్రజాక్షేత్రంలో తమ బలాన్ని నిరూపించుకోవడానికి పార్టీ సిద్ధంగా ఉందని, ఇకపై పోరాటాల పంథా మారుతుందని కవిత స్పష్టం చేశారు. అధికార పార్టీ వైఫల్యాలను ఎండగడుతూ, ప్రజల పక్షాన నిలబడటమే తమ తదుపరి అజెండా అని ఆమె వ్యాఖ్యల సారాంశంగా కనిపిస్తోంది. మొత్తానికి, కల్వకుంట్ల కవిత చేసిన ఈ ఆసక్తికర పోస్ట్ తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఒకవైపు ప్రభుత్వంపై విమర్శలు చేస్తూనే, మరోవైపు తమ పార్టీ పునరుజ్జీవనం ఖాయమనే నమ్మకాన్ని ఆమె వ్యక్తపరిచారు. "మా టైమ్ మొదలైంది" అన్న ఆమె మాటలు రాబోయే ఎన్నికల యుద్ధానికి నాందిగా పరిగణించవచ్చు. ఈ పరిణామాల నేపథ్యంలో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య రానున్న రోజుల్లో రాజకీయ పోరు మరింత రసవత్తరంగా మారే అవకాశం ఉంది.

# సినిమా న్యూస్

## ‘జన నాయగన్’ రిలీజ్ డేట్ ఫిక్స్




తమిళ్ స్టార్ హీరో, టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ నటించిన జన నాయగన్ సినిమాకు వరుసగా ఎదురు దెబ్బలు తగులుతున్న సంగతి తెలిసిందే. మొన్న సంక్రాంతి కానుకగా రిలీజ్ కావాల్సిన ఈ సినిమా, రకరకాల కారణాల వల్ల వాయిదా పడుతూ వచ్చింది. సెన్సార్ బోర్డు వివాదం, కోర్టు కేసులు, ఇతర కారణాల నేపథ్యంలో సినిమా వాయిదా పడింది. అలాగే ఈ సినిమా రిలీజ్ కాకముందే ఆన్లైన్ లో లీక్ కూడా అయిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఈ సినిమా ఎడిటర్ గా పనిచేసిన ప్రదీప్ ఈ రాఘవ్ పై చర్యలు కూడా తీసుకున్నారు.

ఇది ఇలా ఉండగా తాజాగా ఈ సినిమా రిలీజ్ డేట్ పై క్లారిటీ వచ్చేసింది. ఈ సినిమాను వచ్చే నెలలో రిలీజ్ చేసేందుకు సిద్ధమయ్యారట. మే 7వ తేదీ లేదా మే 14వ తేదీలలో జన నాయగన్ సినిమా రిలీజ్ చేసేందుకు చిత్ర బృందం నిర్ణయం తీసుకున్నట్లు టాక్ నడుస్తోంది. ఇందులో భాగంగానే ఈ బుధవారం సెన్సార్ సర్టిఫికెట్ కూడా రానున్నట్లు తెలుస్తోంది. అన్ని అనుకున్నట్లు జరిగితే మే 7 లేదా మే 14వ తేదీలలో ఈ సినిమాను రిలీజ్ చేయనున్నారట. దీంతో విజయ్ అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు.

## పెళ్లి లేకుండానే పిల్లలు ఓకే



సినీ ఇండస్ట్రీలో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న నటి నిత్యామీనన్. కేవలం గ్లామర్‌కే పరిమితం కాకుండా, నటనకు ప్రాధాన్యం ఉన్న పాత్రలను ఎంచుకుంటూ ఈ ‘అలా మొదలైంది’ సినిమాతో ఇండస్ట్రీకి వచ్చి ఏకంగా జాతీయ అవార్డునే దక్కించుకుంది. రీసెంట్‌గా ‘తిరుచిత్రంబలం’ సినిమాకు గాను ఉత్తమ నటిగా నేషనల్ అవార్డు అందుకున్న నిత్యా, ప్రస్తుతం అడపా దడపా చిత్రాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తోంది. అయితే, 37 ఏళ్లు వచ్చినా పెళ్లి చేసుకోకుండా సింగిల్‌గా ఉంటున్న ఈ నటి, తాజాగా ఒక ఇంటర్వ్యూలో తన వివాహం, వ్యక్తిగత జీవితంపై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు నెట్టింట చర్చనీయాంశంగా మారాయి. పెళ్లి గురించి నిత్యామీనన్ చాలా కుండబద్దలు కొట్టినట్లు మాట్లాడింది. ముఖ్యంగా పిల్లల విషయంలో ఆమె చేసిన వ్యాఖ్యలు సంచలనం రేపుతున్నాయి. “పిల్లలు కావాలనుకుంటే పెళ్లి చేసుకోవాల్సిన అవసరం లేదు. పెళ్లితో సంబంధం లేకుండా పిల్లల్ని కనడంలో తప్పులేదు” అని ఆమె అభిప్రాయపడింది. ఇది పూర్తిగా ఒక వ్యక్తిగత నిర్ణయమని, దీనిని ఎవరూ తప్పు పట్టాల్సిన పనిలేదని ఆమె తేల్చి చెప్పింది.

ప్రస్తుతం తన బ్యాచ్‌లర్ లైఫ్‌ను ఎంతో ఇష్టంగా గడుపుతున్న నిత్యా, తనను ఎవరూ నియంత్రించలేరని స్పష్టం చేసింది. “నాకు నా స్వేచ్ఛ అనేది చాలా ముఖ్యం. పెళ్లి అనేది జీవితంలో ఒక భాగం మాత్రమే తప్ప, అదే జీవితం కాదు. నిజమైన ప్రేమ దొరికితే ఖచ్చితంగా పెళ్లి చేసుకుంటాను. కానీ ఒకవేళ పెళ్లి జరగకపోయినా నా జీవితం ఆగిపోదు” అని తన మనసులో మాట బయటపెట్టింది. ఒకప్పుడు తన అమ్మమ్మ పెళ్లి కోసం ఒత్తిడి చేసేదని, కానీ ఇప్పుడు ఇంట్లో వాళ్ల నుంచి కూడా తనకు ఎలాంటి ఇబ్బంది లేదని ఆమె తెలిపింది. తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ భాషలలో స్టార్ హీరోల సరసన నటించి మెప్పించిన నిత్యామీనన్, తన వ్యక్తిగత విషయాల్లో ఎవరి మాటా విననని చెప్పకనే చెప్పింది. పెళ్లి చేసుకోనంత మాత్రాన జీవితం అసంపూర్ణం కాదని, తనకంటూ కొన్ని సిద్ధాంతాలు ఉన్నాయని ఆమె వివరించింది. ఈ వ్యాఖ్యలు చూస్తుంటే నిత్యామీనన్ ఎంత స్వతంత్రంగా ఆలోచిస్తుందో అర్థమవుతోంది. సోషల్ మీడియాలో కొందరు ఆమె మాటలకు మద్దతు తెలుపుతుంటే, మరికొందరు మాత్రం పెళ్లి వ్యవస్థపై ఆమె చేసిన వ్యాఖ్యలపై ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

## స్టార్ ఇమేజ్ కాదే పనితీరే ముఖ్యం



కన్నడ ఇండస్ట్రీ నుండి వచ్చి తన నటనతో, సహజమైన అందంతో దక్షిణాది ప్రేక్షకులను మాయ చేస్తున్న నటి రుక్మిణి వసంత్. అనతి కాలంలోనే మోస్ట్ వాంటెడ్ బ్యూటీగా మారిపోయింది. అతి తక్కువ సమయంలోనే స్టార్ హీరోల సరసన నటించే చాన్స్ దక్కించుకుంది. ‘సప్త సాగరదాచే ఎల్లో’ సినిమాతో సెన్సేషన్ క్రియేట్ చేసిన ఈ భామ, ప్రస్తుతం వరుస భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉంది. ఈక్రమంలో.. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె తన కెరీర్, స్క్రిప్ట్ ఎంపిక, స్టార్ హీరోలతో పనిచేయడంపై ఆసక్తికర విషయాలను పంచుకుంది. “నేను కేవలం ఒక్క విషయాన్ని చూసి సినిమాను ఓకే చేయను. అది పలు అంశాల కలయిక. మొదట కథ చాలా ఆసక్తికరంగా ఉండాలి. దాంతో పాటు నా పాత్ర ప్రయాణంఎలా ఉంది అనేది నాకు చాలా ముఖ్యం. నేను ఎప్పుడూ కథకు కేంద్రబిందువుగానే ఉండాలని కోరుకోను, ఆ పాత్ర కథను ముందుకు నడిపించాల్సిన అవసరం కూడా లేదు. కానీ, నా పాత్రకు ఒక ఆరంభం, మాధ్యమం, ముగింపు ఉండాలి. ఆ పాత్రలో ఎంతో కొంత ఎదుగుదల కనిపిస్తే, దానితో పాటు నేను కూడా నటిగా ఎదగడానికి అవకాశం ఉంటుంది” అని ఆమె చెప్పుకొచ్చారు. ‘కాంతార:చాప్టర్1’ సినిమా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకోవడం గురించి మాట్లాడుతూ.. “కాంతార ఒక అద్భుతమైన ఉదాహరణ. కరావళి ప్రాంత సంస్కృతిని ప్రపంచానికి చూపించడం గొప్ప విషయం.

ఆ మైథిక ప్రపంచంలో భాగమవ్వడం, అందులో చిన్న పాత్ర అయినా సరే చేయడం నాకు ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చింది. ఆ ప్రపంచాన్ని నిర్మించిన విధానం అద్భుతం. అయితే, ఇలాంటి సున్నితమైన సంస్కృతులను, విశ్వాసాలను వెండితెరపై చూపించేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలి. ఇది ఒక సంస్కృతి మాత్రమే కాదు, ప్రజల నమ్మకం. అందుకే సినిమా ప్రారంభంలోనే ఆ భావోద్వేగాలను గౌరవించాలని మేకర్స్ కోరుతారు” అని రుక్మిణి వివరించారు. రిషబ్ శెట్టి, యష్, జూనియర్ ఎన్టీఆర్ వంటి పెద్ద స్టార్లతో పనిచేయడంపై మాట్లాడుతూ.. “మొదట్లో యష్ సార్ వంటి వారిని కలిసినప్పుడు కొంచెం కంగారుగా అనిపిస్తుంది. ఆయన చేసిన గొప్ప సినిమాల ప్రభావం మనపై ఉంటుంది. అలాగే స్టార్ హీరోలు సెట్‌లో చాలా సరళంగా ఉంటారు. తమ ఇమేజ్‌ను తలకెక్కించుకోకుండా, ప్రతి సినిమాను కొత్తగా ప్రారంభిస్తారు. ఎదుటివారికి స్పేస్ ఇస్తూ, అందరి సహకారాన్ని గుర్తిస్తారు. స్టార్ హీరోల ఇమేజ్ కంటే వారి పనితీరే ముఖ్యం. వారి పనితీరును దగ్గరుండి చూడటం ఒక గొప్ప లెర్నింగ్ ఎక్స్‌పీరియన్స్” అని రుక్మిణి తెలిపారు. త్వరలో ‘టాక్సిక్’ సినిమాతో ప్రేక్షకులను అలరించబోతుంది. యష్ హీరోగా.. గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో రాబోతున్న ఈ చిత్రంలో కియారా, తారా సుతారియా కూడా కీలక పాత్రలో కనిపించనున్నారు. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ మూవీ మే 4న థియేటర్స్‌లోకి రాబోతుంది.

